నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
శుక్రవారం | ఏప్రిల్ 19, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

నవతెలంగాణ-సదాశివనగర్

మండలంలోని కల్వరాల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గురువారం ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై చేరినట్టు నాయకులు హరినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు జూకంటి సంగారెడ్డి, జిల్లా సేవాదల్ అధ్యక్షుడు బొంబౌతుల లింగాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

నూతన దంపతులకు ఆశీర్వదించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-పిట్లం

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ వాది బుడగ జంగం రాజు కుమార్తె వివాహ వేడుకలలో గురువారం నిర్వహించగా ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెండ్లి వారు ఏర్పాటుచేసిన భోజన తాంబూలాల ఆతిథ్యమును ఎమ్మెల్యే స్వీకరించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జంబిగే హన్మాండ్లు , పార్టీ నాయకులు , కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



నామినేషన్‌ను స్వీకరిస్తున్న కలెక్టర్


మొదటి రోజు రెండు నామినేషన్లు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

పార్లమెంటు ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ గురువారం ప్రారంభం కాగా, నిజామాబాద్ లోక్ సభ నియో జకవర్గానికి సంబంధించి మొదటి రోజు రెండు నామినేషన్లు దాఖల య్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. స్వతంత్ర అభ్యర్థిగా రాపెల్లి సత్యనారాయణ, విద్యార్థుల రాజకీయ పార్టీ అభ్యర్థిగా భుక్యానందు నామినేషన్‌లు వేశారని వివరించారు.



నామినేషన్ అందజేస్తున్న అభ్యర్థి



ఎండ ప్రచండ ప్రతాపం చూపిస్తున్న భానుడు

- కామారెడ్డిలో 44.2,
- నిజామాబాద్‌లో 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు
- ఉక్కపోతతో జనం విలవిల
- నిర్మానుషంగా మారుతున్న రోడ్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

రోజురోజుకు ఎండలు మండిపోతున్నాయి. మాడలు మలమల మాడుతున్నాయి. నిజామాబాద్ లో వాతావరణ శాఖ అధికారులు ఆరెంజ్ అలర్ట్ ను ప్రకటించారు. తప్పనిసరిగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. ఎండల ప్రచండంతో నిజామాబాద్ జిల్లా ప్రజలు ఉక్కపోతతో ఇబ్బందులు పడుతూ భానుడి ప్రభాతంతో జనం విలవిలలాడుతున్నారు. రోడ్లన్నీ నిర్మానుషంగా మారుతున్నాయి. ఎక్కడ చూసినా ప్రజలు శీతల పానీయాల సేవిస్తున్నారు. ఏప్రిల్ నెలలోనే భానుడి భగభగలతో జనాలు విలవిల్లాడుతున్నారు. ఉదయం 8 గంటలకే ఉప్పెనల ఎండలు ఆరంభమై సాయంత్రం 6 గంటల వరకు తీవ్రంగా ఉంటున్నాయి. ఏప్రిల్ నెలలో ఎన్నడూ లేనంత ఉష్ణోగ్రతలు తారస్థాయికి చేరి గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండటంతో జనం బయటకు వచ్చేందుకు జంకుతున్నారు. తాజాగా గురువారం కామారెడ్డి జిల్లాలో 44.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు కాగా, నిజామాబాద్‌లో 44.0 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు అయింది.

నగరంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. మరో రెండు మూడు రోజులు ఉష్ణోగ్రతలు ఇలాగే పెరుగుతూ ఉంటాయని వడగాలులు విస్తాయని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. ఏప్రిల్‌లోనే గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతుండగా.. మేలో మరింత ఎండలు ముదిరే అవకాశం ఉంది.

రోడ్లమీద జనం లేక..

నగరంలో వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా ఉండడంతో మధ్యాహ్నం వేళాలో రోడ్లన్నీ నిర్మానుషంగా మారిపోతున్నాయి. ఎండలకు తోడు వడగాలులు కూడా వీస్తుండడంతో జనం బయటకు రావాలంటేనే జంకుతున్నారు. దీంతో ఎక్కడ చూడాలన్న రోడ్లపై ఒక్కరూ కనిపించడం లేదు. ప్రధాన రహదారులు నిర్మానుషంగా కనిపిస్తున్నాయి. ఉదయం నుంచి 12 30 గంటల లోపు పనులు ముగించుకొని ఇళ్లకు చేరుకుంటున్నారు.

ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి..

ఎండ వేడిమితో ప్రజలు ఉక్కిరిబికిరవుతున్నారు. బయటకు వెళ్లాలంటే బాబోయ్ ఎండ..ఇంట్లో ఉంటే ఉక్కపోతతో అవస్థలు పడుతున్నారు. వేసవి ఉష్ణోగ్రతల అత్యధిక స్థాయికి చేరుకోవడంతో ఫ్యాన్లు, కూలర్లు కూడా సరిపోవడం లేదు. ఫ్యాన్లు వేసిన వడగాలి రావడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. అత్యవసరమైతే బయటకు వచ్చిన సమయాల్లో కూడా ఎండా నుంచి రక్షణ పొందేందుకు గొడుగులు, టవాళ్ల ,టోపీలను ఆశ్రయిస్తున్నారు. మరో పక్క దాహార్తిని తీర్చుకోవడానికి శీతల పానీయాలు చెరుకు, రసం, లస్సి జ్యూస్ లాంటివి సేవిస్తున్నారు. రోడ్డు పక్కన సోడా బండ్లకు బలే గిరాకీ ఉంటుంది. నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయలు, కీర దోసకాయలు, మజ్జిగ తీసుకుంటే వేసవి తాపం మరింత ఉప శమనం పొందవచ్చునని కొబ్బరి బొండాల నీరు తాగాలని వైద్యులు సూచిస్తున్నారు.

వడ దెబ్బతో జాగ్రత్త..

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇప్పటికే ఓ బాలుడు వడదెబ్బతో మతి చెందిన విషయం తెలిసింది. అందుకు అనుగుణగా వాతావరణ శాఖ అధికారులు కూడా ప్రజలను హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రతను చూసుకొని బయటకు వెళ్లాలని లేదంటే వడదెబ్బకు గురికావాల్సిన పరిస్థితి ఎదుర వుతుందని భావిస్తున్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల వడదెబ్బ తగిలి ప్రాణాలు పోయే పరిస్థితి ఏర్పడుతుంది. ఇప్పటికే ఇందల్‌వాయిలో ఒక బాలుడు మృతిచెందగా, నవీపేట్‌లో ఉపాధి కూలీ మృతిచెందారు. చిన్నపిల్లలు, వద్ధులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, ఆరు బయట పనిచేయవలసి ఉన్న వారు, జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండాకాలం సాధ్యమైనంత మట్టుకు నీడలో ఉండాలని బయటకు వెళ్లాల్సిన పరిస్థితుల్లో ఉదయము 10 గంటలకు ముందు కానీ, సాయంత్రం వాతావరణం చల్లబడ్డ తర్వాత బయటి పనులు చూసుకోవాలని, ఇంటి కిటికీలను తెరిచి గాలి, వెలుతురు వచ్చేలా చూసుకోవాలని అయితే వేడిగాలి రాకుండా గది చల్లగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు తెలుపుతున్నారు. ఎండలో వెళ్ళవలసి వస్తే గొడుగు తీసుకువెళ్లడం కూలింగ్ గ్లాసెస్ ధరించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వీలైనంతగా మంచినీళ్ల తాగుతూ ఉండాలని శరీర లవణాలను కోల్పోకుండా ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని చెమటను గ్రహించి చల్లగా ఉండే కాటన్ దుస్తువులు ధరించాలని వైద్యులు సూచిస్తున్నారు.

శీతల పానీయాలు తీసుకోవడం మంచిది కాదు అని, వాటికి బదులుగా కొబ్బరి బొండం మజ్జిగ వంటివి తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తున్నారు. ఎండాకాలం తగిన జాగ్రత్తలు తీసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

వర్షానికి తడిసిన ధాన్యం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని ఆయా గ్రామాలలో గురువారం సాయంత్రం ఈదురుగాలు వర్షంతో ఆరబెట్టిన ధాన్యం తడిసి ముద్దయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని శెట్టిపల్లి పరమళ్ళ మెగారం అయ్యపల్లి బోనాలు గ్రామాల్లో ఈదురు గాల్లో వర్షం రావడంతో రైతులు ఆరబెట్టిన ధాన్యం కాపాడుకోవడానికి కోసం నానా తండాలు పడ్డారు. అకస్మాత్తుగా వర్షం రావడంతో వేసేలోపే ధాన్యం తడిచినట్టు తెలిపారు. ఆరబెట్టిన ధాన్యం వెంటనే తూకం చేయాలని రైతుల కోరుతున్నారు.

తూకంలో జాప్యం చేయడం వల్లే రైతులకు నష్టం వాటిల్లితోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఏమి శాతాన్ని పరిశీలించి వెంటనే తూకం చేయాలని రైతుల కోరుతున్నారు.



తడిసిపోయిన ధాన్యం

పాదయాత్రదారులకు అల్పాహారం పంపిణీ

నవతెలంగాణ-జుక్కల్

మండలం నుంచి పాదయాత్రగా కొండగట్టుకు వెళ్తున్న హనుమాన్ దీక్ష చేపట్టిన స్వాములకు కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం అధ్వర్యంలో అల్పహరంతో పాటు పండ్లు, తాగునీరు సమకూర్చినట్టు నాయకులు తెలిపారు. ఈ సంధర్భంగా యూత్ నాయకులు అరుణ్ మాట్లాడుతు హనుమాన్ స్వాములు జుక్కల్ నుండి బుధవారం రోజు కాలినడకన కొండ గట్టుకు వెళ్తున్న క్రమంలో వారికి సహయం అందించేందుకు కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులందరం చర్చించుకుని అల్పహరంతో పండ్లు మంచి నీరు పంపిణి చేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మంచిరోజులు రాబోతున్నాయ్

- గ్రామాల్లో సమస్యలు తెలుసుకున్నా..
- ఇక పరిష్కారంపై దృష్టిసారిస్తా
- ఎమ్మెల్యే తోట లక్ష్మికాంత్‌రావు

నవతెలంగాణ-నిజాంసాగర్

జుక్కల్ నియోజకవర్గానికి మంచిరోజులు రాబోతున్నట్టు ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంత్‌రావు తెలిపారు. మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి మండలాల కార్యకర్తల సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా పనిచేసిన హనుమంత్ షిండే జుక్కల్‌ను ఏమాత్రం అభివృద్ధి చేయలేదని విమర్శించారు. గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాలైన రోడ్లు, వీధి దీపాలు, మురికి కాలువలు ఏది కూడా సరిగా లేవని గుర్తించినట్టు తెలిపారు. తాను ప్రతిరోజు ఏదో ఒక గ్రామానికి తిరుగుతూ గ్రామాలలోని సమస్యలు తెలుసుకుంటూ నిరంతరం వాటి పరిష్కారానికై పని చేస్తూ ఉంటున్నట్టుతెలిపారు. మిషన్ భగీరథ అధికారులతో తాగునీటిపై ఆరా తీస్తే 160 గ్రామాలకు తాగు నీటి సమస్య ఉందని తెలిసిందని అన్నారు. తక్షణమే ఆ సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి వెంటనే నిధులు మంజూరు చేయించి తాగునీటి సమస్యను తీర్చినట్టు గుర్తుచేశారు. గత పాలకులను చూస్తే ఎక్కడి గొంగడి అక్కడే ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నుండి గ్రామాలలో ఎన్నో మార్పులు వచ్చాయని తెలిపారు. పార్లమెంట్ బిజెపి అభ్యర్థి అయినా బిబి పాటిల్ గత పది సంవత్సరాల నుండి ఎంపీగా పనిచేసినా నియోజకవర్గానికి ఎటువంటి అభివృద్ధి చేయలేదని ఆయన అన్నారు. కనీసం నియోజకవర్గానికి కూడా ఆయన రాలేదని ఇంకా ఏం మొహం పెట్టుకొని ఓట్లు అడుగుతున్నారని ప్రశ్నించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేశ్ షెట్కార్‌ను గెలిపియాలని ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పార్లమెంటులో ఉంటే మన నియోజకవర్గానికి సంబంధించిన నిధులు కేంద్రం నుండి తీసుకొచ్చే విధంగా సురేష్ శెట్కర్ కృషి చేస్తారని అన్నారు. వేరే పార్టీ అభ్యర్థి గెలిస్తే కేంద్రం నుండి వచ్చే నిధులు నియోజకవర్గానికి అందవని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, తెలంగాణ ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్, మమ్మద్ నగర్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, నిజం సాగర్ మండల అధ్యక్షులు మల్లికార్జున్, మాజీ జెడ్పిటిసి చీకోటి ప్రదీప్, యూత్ అధ్యక్షులు మల్లయ్య గారి ఆకాష్, వివిధ మండలాల అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే



ఎడ్లబండ్ల ప్రదర్శన నిర్వహిస్తున్న ముదిరాజ్ సంఘం సభ్యులు

ఎడ్లబండ్ల ప్రదర్శన

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రంలోని పెద్దమ్మ తల్లి దేవాలయం వార్షికోత్సవం సందర్భంగా ముదిరాజ్ సంఘము పెద్దమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మణ్ ముదిరాజ్ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో పెద్దమ్మ అమ్మవారికి అభిషేకం, అలంకరణ చేపట్టి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘము పెద్దమ్మ ఆలయం కమిటీ అధ్యక్షులు పున్న లక్ష్మన్ మాట్లాడుతూ దోమకొండ మండల కేంద్రంలోని ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో పెద్దమ్మ ఆలయం లో వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేసి, ఎడ్ల బండ్ల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించమని, 19 వ తేదీ శుక్రవారం రోజున పెద్దమ్మ పెద్ది రాజుల కళ్యాణమ్ మహెూత్సవం, శనివారం అమ్మ వారికి బోనాలు సమర్పణ, పలు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతేటా వైభవంగా వేడుకలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు పెద్ద బాలయ్య, ప్రధాన కార్యదర్శి బోయిని సత్యం, కోశాధికారి నర్సింలు, ఆలయం కమిటీ సభ్యులు, ముదిరాజ్ సంఘము సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల పనులు వేగంగా చేపట్టాలి

- జూన్ 10లోగా పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

నవతెలంగాణ-లింగంపేట్

జిల్లా వ్యాప్తంగా పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతుల రూపకల్పన పనులు జూన్ 10వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. గురువారం లింగంపేట మండలంలోని లింగంపల్లి ఖుర్దు ప్రాథమిక పాఠశాల మరియు ఉన్నత పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రభుత్వం రానున్న విద్యా సంవత్సరం గాను పాఠశాలలో నెలకొన్న మౌలిక వసతులు రూపకల్పన కోసం నిధులు మంజూరు చేసిందన్నారు. తాగునీరు విద్యుత్తు మరుగుదొడ్లు మూత్రశాలలు తో పాటు తదితర విద్యార్థులకు అవసరమైనటువంటి వసతులు కల్పించేందుకు అమ్మ ఆదర్శ పాఠశాలలలో సకాలంలో పనులు చేపట్టాలన్నారు. నిధులు మంజూరైన మౌలిక వసతుల కల్పనపై పంచాయతీ రాజ్ డిఇ వెంకటేశ్వర్లు ఏఈ రాకేష్ లకు, పాఠశాల ప్రధానోపాధ్యాయు లకు దిశా నిర్దేశించారు. పాఠశాలలకు మంజూరైన పనులను జూన్ 10వ తారీఖు లోపు పూర్తి చేయాలని సూచించారు.

ఇట్టి పనులను గ్రామ సమాఖ్యల ఆధ్వర్యంలో పూర్తిచేయాలని ఆయన ఆదేశించారు . ఇట్టి కార్యక్రమంలో మండల విద్యాధికారి రామస్వామి పంచాయతీరాజ్ డి ఈ వెంకటేశ్వర్లు ఏఈ రాకేష్ స్థానిక ఎమ్మార్వో, నరేష్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



పనులను పరివీలిస్తున్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్



పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో సవితరెడ్డి

ఉపాధి హామీ పనుల పరిశీలన

నవతెలంగాణ-రామారెడ్డి

మండలంలోని కన్నాపూర్ తండాలో గురువారం ఎంపీడీవో సవిత రెడ్డి, ఏపీవో ధర్మారెడ్డి తో కలిసి ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని ఉదయాన్నే పనికి రావాలని, తగినన్ని త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలని, సూచించారు. రామారెడ్డి పి హెచ్ సి లో ఓఆర్ఎస్, ఐవి ఫ్లుడ్స్ నిలవలపై పిహెచ్సి వైద్యులు సురేష్ ను అడిగి తెలుసుకున్నారు.

అనుమతి లేని కోచింగ్ సెంటర్‌లను మూసివేయాలి

- పీడీఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి జి.సురేశ్

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఎలాంటి అనుమతి లేకుండా నడిపిస్తున్న కోచింగ్ సెంటర్‌ను వెంటనే మూసివేయాలని పిడిఎఫ్ రాష్ట్ర కోశాధికారి జి సురేష్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలో పీడీఎస్‌యూ ముఖ్య నాయకుల సమావేశాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేశ్ మాట్లాడుతూ ఇంటర్ చదువుతున్నటువంటి విద్యార్థుల పరీక్షలు ముగియడంతో అలాంటి విద్యార్థులకు వలవేయడానికి కొన్ని ఎంసెట్ కోచింగ్ సెంటర్లు పుట్టుకు వచ్చాయన్నారు. అందులో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రంలోని సాందీపని కళాశాల ఎదురుగా గల కమర్షియల్ బిల్డింగులో ఎలాంటి అనుమతి లేకుండా శ్రీ హర్ష కోచింగ్ సెంటర్‌ను ఎలాంటి అనుభవం లేని వ్యక్తులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కోచింగ్ సెంటర్ గతంలో డిఎస్పి కార్యాలయం ఎదురుగా గాల కాలనీలో ఉండేదనీ, అక్కడనుండి ఎలాంటి షిఫ్టింగ్ పర్మిషన్ లేకుండా ఇక్కడికి మార్చినట్టు తెలిపారు. విద్యార్థి సంఘ నాయకులు వెళ్లి కోచింగ్ సెంటర్ యాజమాన్యంతో మాట్లాడగా మీకు పర్మిషన్ ఉందా అని అడిగితే లేదు అప్లై చేశాము అని చెప్తున్నారు. మరో ఇరవై రోజులు అయితే విద్యార్థులకు క్లాసులు కూడా పూర్తి అవుతాయనీ, ఈ కోచింగ్ సెంటర్‌లో మ్యాస్, కెమిస్ట్రీ ఇద్దరు లెక్చరర్ల తోనే నడిపిస్తున్నారని ఆరోపించారు. ఫిజిక్స్ లెక్చరర్ కోసం మాట్లాడుతున్నాము త్వరలో వస్తాడు అని చెప్తున్నారని తెలిపారు. ఈ కోచింగ్ సెంటర్‌కు సంబంధించి ఫీజు నియమ నిబంధనలు లేకుండా వేలది రూపాయలు విద్యార్థుల నుండి తీసుకుంటూన్నారని, విద్యార్థుల శ్రేయస్సు కోసం కాకుండా వారి లాభాల కోసమే ఏర్పాటు చేసిన కోచింగ్ సెంటర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. వీరికి లాభాలు లేవని కోచింగ్ సెంటర్‌ను మధ్యలోనే ఆపేసి వెళ్లిపోతే విద్యార్థులకు అన్యాయం జరుగుతుందనీ, విద్యాశాఖ అధికారులు ఇలాంటి కోచింగ్ సెంటర్‌పై చట్ట ప్రకారం చర్యలు తీసుకొని కోచింగ్ సెంటర్‌ను మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బాలాజీ, రవి, అఖిల్ ,అనిల్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పిడిఎస్‌యూ రాష్ట్ర కోశాధికారి సురేశ్

పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహెూత్సవం

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని అయ్యపల్లి గ్రామంలో నూతనంగా పెద్దమ్మ ఆలయం నిర్మాణం చేపట్టగా.. ఆలయంలో శనివారం నుండి పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టప మహెూత్సవ కార్యక్రమం ప్రారంభం కానున్నట్టు ముదిరాజ్ సంఘం సభ్యులు పెద్దమ్మ ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

ఈనెల 20 శనివారం నుండి 23వ తేదీ మంగళ వారం వరకు పెద్దమ్మ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు రోజువారీగ నిర్వహించనున్నట్టు తెలిపారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలించిన్న ప్రత్యేక అధికారి మునినాయక్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని నీలా పేపర్ మిల్ గ్రామంలో గురువారం గ్రామ ప్రత్యేక అధికారి మునినాయక్ నర్సరీని పరిశీలించారు. గ్రామపంచాయతీ సమీపంలో ఏర్పాటు చేసిన నర్సరీని పరిశీలించిన ఆయన నర్సరీలో ఎండు ముఖం పట్టిన మొక్కలను తొలగించి కొత్త మొక్కలను ఏర్పాటు చేయాలని గ్రామ కార్యదర్శి అమ్రిన్‌ను ఆదేశించారు. మొక్కలు వాడిపోకుండా ఉదయం సాయంత్రం వేళల్లో వాటికి నీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

గల్ఫ్ పాలసీ అభినందనీయం



నవతెలంగాణ-ఆర్మూర్

గల్ఫ్ పాలసీ ఏర్పాటుపై, గల్ఫ్ కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ చూపడం అభినందనీయమని తెలంగాణ బిసి సంక్షేమ సంఘం ఎన్నారై అధ్యక్షులు బట్టు స్వామి గురువారం తెలిపారు. రైతుల తరహాలోనే గల్ఫ్ కార్మికులకు కూడా జీవిత బీమా సౌకర్యం కల్పిస్తామని, తెలంగాణ గల్ఫ్ అండ్ అదర్ ఓవర్సీస్ వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు ద్వారా గల్ఫ్‌తో పాటు ఇతర దేశాలలో ఉన్న తెలంగాణ వారి హక్కులకు రక్షణ కల్పించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం హర్షనీయమని అన్నారు. తెలంగాణ ప్రజలకు గల్ఫ్ గోస లేకుండా చూడాలని, ఎన్నారై సెల్‌ను పటిష్టం చేయాలని, కేరళ తరహా పాలసీని రూపొందించాలని తెలిపారు

అబద్ధాల కోరు అరవింద్‌ను ఓడించండి

- రైతు ఐక్య కార్యాచరణ కమిటీ

నవతెలంగాణ-ఆర్మూర్

అబద్ధాల కోరు ఎంపీ అరవింద్‌ను ఓడించాలని రైతు ఐక్య కార్యాచరణ కమిటీ కన్వీనర్లు మంతిని గంగారాం సుర్బిర్యాల లింగారెడ్డి, బి. దేవారం అన్నారు. రైతు ఐక్య కార్యచరణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. పసుపు బోర్డు తెస్తానని, లేని పక్షంలో ఐదు రోజుల్లోనే రాజీనామా చేస్తానని లేకుంటే రైతులతో కలిసి ఉద్యమాల్లో పాల్గొంటానని అన్నారు. ఐదు సంవత్సరాల క్రితం పార్లమెంట్ ఎన్నికల ముందు మాట ఇచ్చి, మరిచిపోయిన ధర్మపురి అరవింద్ మళ్లీ ఎన్నికల పేరుతో పార్లమెంటు స్థానానికి పోటీ చేస్తున్న సందర్భంగా అబద్ధాలు చెప్పి ప్రజలను, రైతులను మోసగించిన అరవింద్‌ను ఓడించాలని వారు తెలిపారు. పసుపు బోర్డు కాదు స్పైసెస్ బోర్డు తెచ్చానని, ఒకటి రెండు రైతులకు కింటాకు పసుపు 15 వేల రూపాయలు రాగానే అది అరవింద్ పుణ్యమని జోరుగా ఆడంబరంగా ప్రచారం చేస్తున్న బిజెపి రైతులకు సూటి ప్రశ్న వేస్తున్నామని అన్నారు. ఏ ఒక్క బిజెపి నాయకుడు పసుపు బోర్డు ఎక్కడ ఉంది.. ఏ రాష్ట్రానికి ఇస్తున్నారు.. ఏ జిల్లాలో వస్తుంది అని అడిగారా.. స్పష్టత ఇవ్వగలరా.. అని



మాట్లాడుతున్న నాయకులు

అన్నారు. ఈ అరవింద్‌తో కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్ మాధవ్ లాంటి వాళ్ళతో పసుపు బోర్డు గురించి మాట్లాడించి నమ్మించి గెలిచారని తెలిపారు. ఇప్పుడు వారి మాటలపైన నమ్మకం లేదని తెలుసుకొని దేశ ప్రధానమంత్రి తోటే పసుపు బోర్డు ఇస్తామని ప్రకటించి వారితో కూడా అబద్ధాలు పలికించడం సిగ్గుచేటని అన్నారు. ప్రధానమంత్రి చెప్పిన పసుపు బోర్డు గెజిట్లో పసుపు బోర్డు ఎక్కడ వస్తుంది? ఏ ప్రాంతంలో ఉంటుంది.. ఎప్పుడు వస్తుంది అనే విషయంలో స్పష్టత ఇవ్వకపోవడం ఏంటని వారన్నారు. రైతు నాయకులపై అనుచిత వాఖ్యలు చేసిన నూతుల శ్రీనివాస్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఏ ఒక్కరోజు రైతుల తరపున పోరాడని మీరు రైతులమని, రైతుల కోసం పోరాడే మాలాంటి ఉద్యమ నాయకులను రైతులు కారని అనడం నీ అతి వివేకానికి నిదర్శనమని వారు తెలిపారు. ఏ ఒక్క రోజైనా రైతుల పక్షాన అరెస్టు అయిన రోజులు మీకు ఉన్నాయా.. మేము రైతులం కాకుంటే మాపైన పోలీసు కేసులు ఎందుకు పెట్టారు.. మీరు ఒక్కరోజైనా జైలుకు వెళ్లారా.. అని ప్రశ్నించారు. కావున రైతుల విషయంలో రైతు ఐక్యచరణ కమిటీపై నోరు అదుపులో పెట్టుకోకపోతే ఖబర్దార్ అని వారు తెలిపారు. అదేవిధంగా ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో రైతులు, ప్రజలు అరవింద్‌కి బుద్ధి చెబుతారని, రైతులను మోసగించిన అరవింద్ మాటలు నమ్మే పరిస్థితి లేదని, ధర్మపురి అరవింద్‌ను ఓడించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐక్య కార్యచరణ కమిటీ నాయకులు ఏపీ గంగారాం, శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ల సమావేశం



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ల ఇన్‌ఛార్జి మోహన్‌రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలకేంద్రంలో మండల బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ ఏజెంట్ల ఇన్‌ఛార్జి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బాల్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్‌గౌడ్, 11వ బూత్ స్థాయి ఏజెంట్లు ఇమ్రాన్ ఖాన్, షేక్ జావీద్, సంతోష్ గౌడ్, నక్కల శ్రీనివాస్ గౌడ్, వివేక్ పెసరి, లోచారం వినేష్, వడ్ల రాజేశ్వర్, మేక సతీష్ బండి మల్లేష్, కుందరం శ్రీనివాస్, సంజీవ్ గౌడ్, కృష్ణంరాజు పాల్గొన్నారు.

నేడు బహిరంగ సభకు మాజీ మంత్రి హరీష్ రావురాక

- నాయకులు, కార్యకర్తలు హాజరై విజయవంతం చేయాలి

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ పార్లమెంట్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేడు శుక్రవారం జరగబోయే ఓల్డ్ కలెక్టరేట్ కార్యాలయం వద్ద బీఆర్ఎస్ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా మాజీ ఆర్థిక శాఖ మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సిద్దిపేట్ ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు పాల్గొంటారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, వద్ద నామినేషన్ దాఖలు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ నామినేషన్ ప్రక్రియలో మాజీ మంత్రివర్యులు హరీష్ రావు పాల్గొంటారు. కావున నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం మున్సిపల్ చైర్మన్లు జడ్పిటిసిలు, ఎంపీపీలు, సొసైటీ చైర్మన్లు, సొసైటీ డైరెక్టర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, బీఆర్ఎస్ పార్టీ మండలాల అధ్యక్షులు, పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరు కావాలని తెలిపారు.

తె.మ నూతన కమిటీ ఎన్నిక



నియామక పత్రాలు అందజేస్తున్న యూనియన్ నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ (తె.మ) జిల్లా అధ్యక్షులుగా సుంకరి రాజేష్, ప్రధాన కార్యదర్శిగా సంఘంకార్ ధనుంజయ్, కోశాధికారిగా పులి అనిల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికైన వారికి గురువారం టీయుడబ్ల్యుజె జిల్లా కమిటీ తరపున నియామక పత్రాలు అందజేశారు. తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ (ఐజెయు)కు తెమ అనుబంధంగా పని చేస్తుందని యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ స్టేట్ ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్‌ను బలోపేతం చేయడంలో భాగంగా జిల్లాలో కొత్త కమిటీని ఎంపిక చేశామన్నారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సమస్యలపై స్పందించి పని చేయాలని తెమ నూతన బాధ్యులకు సూచించారు. కార్యక్రమంలో ఐజేయు కౌన్సిల్ సభ్యులు చింతల గంగాదాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డాక్టర్ బొబ్బిలి నర్సయ్య జీ.ప్రమోద్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ కార్యదర్శి బైర శేఖర్, ఉపాధ్యక్షులు జెట్టి గోవిందరాజు, టీయూడబ్ల్యూజె ఐజెయు జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ, కోశాధికారి సిరిగాద ప్రసాద్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాకాల నర్సింలు, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

పైప్‌లైన్ మరమ్మతులు



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని పేపర్ మిల్లు గ్రామంలో వారం రోజులుగా రెండు వార్డులకు పైప్ లైన్ లీకేజీ తో తాగునీటి సమస్య ఏర్పడింది. ప్రజలు తాగునీటి కోసం వ్యవసాయ బోర్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి నెలకొనడంతో గురువారం ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ ముని నాయక్, ఏఈ గబ్బర్‌సింగ్ గ్రామపంచాయతీని సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. గతంలో తాగునీటి సమస్య ఏర్పడగా బోధన్ ఎమ్మెల్యే పి సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు కొత్త పైపులైన్ వేయగా అది ప్రస్తుతం ప్రజలకు నీటి అందిస్తుందన్నారు. పాత పైప్ లైన్ లీకేజీలు ఏర్పడడంతో రెండు మూడు వార్డులకు సమస్య తీవ్ర రూపం దాల్చింది. వెంటనే వారు 100 మీటర్ల పైపును కొనుగోలు చేసి లీకేజీల మరమ్మతులకు శ్రీకారం చుట్టారు. గురువారం సాయంత్రం జెసిబి తో స్థానిక గ్రామ కార్యదర్శి అమ్రిన్ ఆధ్వర్యంలో పైప్ లైన్ ఏర్పాటు చేశారు. రేపటి నుంచి అయినా తాగునీటి సమస్య లేకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

రైతులకు ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గ్రామాల్లో గురువారం వరి కల్లాల్లో పనిచేస్తున్న రైతులకు గోవింద్‌పేట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ మానస, ఆరోగ్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారిణి డాక్టర్ మానస మాట్లాడుతూ.. వడదెబ్బ అనేది తక్షణ వైద్య సహాయం అందవలసిన పరిస్థితి అని అన్నారు. శరీరంలోని ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెంటిగ్రేడ్ అంతకంటే అధికంగా అయినప్పుడు వడదెబ్బకు గురైనట్లుగా నిర్ధారించుకోవాలని సూచించారు. వీలైనంత ఎక్కువ మొత్తంలో నీటిని తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్నం పూట



ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసిన్న వైద్యాధికారి డాక్టర్ మానస

అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లొద్దని బయటకు వెళ్లవలసిన అవసరం వచ్చినప్పుడు సన్నని కాటన్ వస్త్రాలు ధరించాలని నెత్తికి వేడి తగలకుండా రక్షణగా కాటన్ టవల్ కానీ టోపీ ధరించాలని తెలిపారు. శరీరంలో నుండి చెమట రూపంలో నీరు వెళ్లిపోవడంవల్ల శక్తిహీనంగా అవ్వడం జరుగుతుందన్నారు. దీనికోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లో తాగడం వల్ల కోల్పోయిన శక్తిని తిరిగి పొందవచ్చు అన్నారు.

వడదెబ్బ లక్షణాలు..

అలసట శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, చికాకు, స్పృహ కోల్పోవడం, వాంతులు, తలనొప్పి, లాంటివి ఉంటే వడదెబ్బ సోకిందనుకోవాలి. కార్యక్రమంలో ఫార్మసిస్ట్ లక్ష్మణ్, స్టాఫ్ నర్సులు కల్పన, తరంగిణి, ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన పలువురు ఖానాపూర్ నాయకులు

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని ఖానాపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ నాయకుడు రవి ఆధ్వర్యంలో ఖానాపూర్ మాజీ సర్పంచ్ పెంబర్తి నరేష్, మాజీ ఎంపిటిసి బాక మల్కన్న, మాజీ ఉపసర్పంచ్ ఉమ్మెడ నర్సయ్య, మల్కన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సుంకరి సంతోష్, సింగిరెడ్డి సాయిలు, చింతకుంట గంగాధర్, బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్చార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ మార చంద్రమోహన్ రెడ్డి మాజీ నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యాళ్ల సాయరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోచన్న సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ మస్కా నర్సయ్య, మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సపల్లి జీవన్, మండల కార్యదర్శులు, మండల మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని గెలిపించాలి

- పలు గ్రామాల్లో ప్రచారం

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని అందాపూర్, మగ్గిడి, ఖానాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి తాడిపత్రి జీవన్‌రెడ్డికి చేతు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని చెబుతూ పలు గ్రామాల్లో ఆనాడు ఇందిరమ్మ ఇచ్చిన ఇల్లు తప్ప ఇప్పటివరకు ఈ భారతీయ జనతా పార్టీ ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు పథకాలను చెపుతూ.. నాలుగు పథకాలను అమలు చేయడం జరిగిందని, మరో రెండు పథకాలు ఎంపీ ఎలక్షన్లు పూర్తికాగానే అమలు పరుస్తామని చెప్పారు. మీ గ్రామానికి మీకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా నేను ఉన్నానని భరోసా కల్పించారు. రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు ఇపిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ మారా చంద్రమోహన్ రెడ్డి, మాజీ నిజాంసాగర్ కెనాల్ చైర్మన్ యల్లా సాయిరెడ్డి పాల్గొన్నారు. మండల ఎంపిపి పస్కా నర్సయ్య , బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్సాపల్లి జీవన్ , మండల అధ్యక్షులు చిన్నారెడ్డి, దేగాం ఎంపిటిసి శ్రీనివాస్ గౌడ్, అంకాపూర్ ఎంపిటిసి గంగారెడ్డి, మగ్గిడి మాజి సర్పంచ్ నర్సయ్య, మాజీ సర్పంచ్ లక్ష్మీ నారాయణ గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు జెన్నపల్లి గంగాధర్, మగ్గిడి దేవారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వినయ్‌కుమార్‌రెడ్డి

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభించిన్న రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ

నవతెలంగాణ-ఆర్మూర్

రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా సమీపంలోగల ఖాందేష్ కాంప్లెక్స్ వద్ద ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని గురువారం రక్ష స్వచ్ఛంధ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖాందేష్ శ్రీనివాస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఖాందేష్ మాట్లాడుతూ.. బాటసారుల దాహార్తిని తీర్చడంకోసం తమ వంతు కృషి చేయాలనే సదుద్దేశంతో రక్ష స్వచ్ఛంధ సంస్థ సభ్యులు అందరం కలిసి ప్రతి సంవత్సరం చలివేంద్రం ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో రక్ష సంస్థ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి విద్యా ప్రవీణ్ పవార్, ఉపాధ్యక్షులు జిందమ్ నరహరి, విద్యా గోపి, కార్యనిర్వాహక కార్యదర్శులు బేతు గంగాధర్, తులసి పట్వారి, ఖాందేష్ సత్యం, సంయుక్త కార్యదర్శి మీరా శ్రావణ్ మక్కల సాయినాథ్, షాహీద్, నరేందర్, సురేష్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

చెక్ పోస్ట్ వద్ద వాహనాల తనిఖీ



వాహనాన్ని తనిఖీ చేస్తున్న పోలీసులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రం శివారులోని బ్రహ్మంగారి గుట్ట వద్ద ఏర్పాటుచేసిన అంతర్ జిల్లా చెక్ పోస్ట్ వద్ద గురువారం పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో ఈ చెక్ పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. కమ్మర్ పల్లి ఎస్ఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి వాహనానికి సంబంధించిన పత్రాలను పరిశీలించారు. వాహన యజమాని వివరాలను అడిగి తెలుసుకొని రికార్డుల్లో నమోదు చేశారు. వాహన తనిఖీల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వీడియో గ్రాఫర్‌తో వీడియో తీయించారు. అంతకుముందు చెక్ పోస్ట్‌ను ఎంపీడీవో చింతరాజ శ్రీనివాస్ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్ట్ నుండి ఇరువైపులా ప్రయాణించిన వాహనాల వివరాలతో కూడిన రికార్డులను పరిశీలించారు. చెక్ పోస్ట్ వద్ద సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసిన అనంతరమే పంపించాలని చెక్ పోస్ట్ సిబ్బందికి ఆయన సూచించారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

- కమిషనర్‌కు సీఐటీయూ వినతి




వినతి పత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-భీంగల్

మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ రామకృష్ణకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా గౌరవ అధ్యక్షులు రమేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు . కార్మికులకు రెండు సంవత్సరాలకుపైగా చెల్లించవలసిన పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను జమ చేయకపోవడంతో కార్మికులు నష్టపోతున్నారని అన్నారు. అదేవిధంగా గతంలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన వెయ్యి రూపాయల వేతనం చెల్లించటం లేదని తెలిపారు. కార్మికులకు ఆదివారం సెలవు అమలు చేయడం లేదని, కార్మికులకు చీపుర్లు, పారలు, గ్లౌజులు, చెప్పులు ఇవ్వటం లేదని కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు కార్మికులకు ఆదివారం సెలవు సెలవును అమలుచేయడంతో పాటు బకాయిలను చెల్లించాలని అన్నారు. లేకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక నాయకులు గంగవ్వ, బాబాయ్, సాయిలు, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధుల నేత్ర దానం

- మెడికల్ కాలేజీకి పార్థివదేహం అందజేత



నవతెలంగాణ-బోధన్

బోధన్ పట్టణంలోని ఆచన్ పల్లికి చెందిన మెట్టు నాగ అచ్చమ్మ (63) వృద్ధాప్యంతో గురువారం మృతి చెందారు. దాంతో ఆమే కుటుంబ సభ్యులు మృతురాలి నేత్రాలను లయన్స్ కంటి ఆసుపత్రికి దానం చేశారు. అలాగే రాకాసిపేట్ కాలనీకి చెందిన బొడ్డు వెంకటేశ్వర రెడ్డి (90) వృద్ధాప్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబసభ్యులు సైతం ఆయన నేత్రాలను లయన్స్ క్లబ్ ఆఫ్ భవాని ద్వారా హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ హాస్పిటల్‌కు దానం చేశారు. అవయవదానం కోసం ఆయన పార్థివదేహన్ని నిజామాబాద్ మెడికల్ కాలేజీకి అప్పగించారు. మున్సిపల్ చైర్మెన్ తూము పద్మావతి మృతుల అంత్యక్రియలలో పాల్గొని నివాళులు అర్పించారు.

21న సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టాపన

నవతెలంగాణ-ఆర్మూర్

మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తిరుమల కాలనీలో ఈనెల 21న ప్రసన్న ఆంజనేయస్వామి దేవాలయం యందు సుబ్రమణ్య స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాలనీ అధ్యక్షులు తంగళ్ళపల్లి శ్రీనివాస్, ఆశాలత దంపతులు గురువారం తెలిపారు. నంబి నరేష్ శాస్త్రి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమంలో అన్నదాన కార్యక్రమం సైతం నిర్వహిస్తున్నట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కరువు

- మండుటెండలో పనులు చేస్తున్న ఉపాధి కూలీలు



పనిచేస్తున కూలీలు

నవతెలంగాణ-రెంజల్

ఉపాధి హామీ కూలీలకు సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొలతల ప్రకారం పనిచేయడానికి తాము సిద్ధంగా ఉన్నప్పటికీ మండుటెండలో పనిచేయడానికి టెంట్లు లేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని వారు ఆరోపించారు. అధికారులు నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయకపోవడం, తాగునీటిని బాటిళ్లలో తామే తీసుకోవాల్సి రావడం, జరుగుతుందని వారు పేర్కొంటున్నారు. అధికారులు కూలీలకు సరైన సౌకర్యాలను కల్పించి ఎండ దెబ్బ తగలకుండా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్షేత్రస్థాయకులు ఓఆర్ఎస్ పాకెట్లను మాత్రం అందజేస్తున్నారని, ప్రథమ చికిత్స కిట్లను సైతం ఉన్నప్పటికీ మిగతా సౌకర్యాలు కల్పించాలని కూలీలు కోరుతున్నారు.

చెట్ల కొమ్మల నరికివేత

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలో విద్యుత్ తీగలకు ఆనుకొని ఉన్న చెట్ల కొమ్మలను గురువారం నరికేసినట్లు లైన్మెన్ శశికాంత్‌రెడ్డి తెలిపారు. ఉదయం 9గంటల నుంచి 11గంటల వరకు చెట్ల కొమ్మలను నరికి వేసినట్లు ఆయన పేర్కొన్నారు. రెండు గంటల పాటు విద్యుత్ అంతరాయం ఏర్పడిందని విద్యుత్ అంతరాయానికి సహకరించిన మండల ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



చెట్లకొమ్మలను నరికివేస్తున్న సిబ్బంది

వడదెబ్బతో ఒకరి మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నాగ్ పూర్ గేట్ సమీపంలోని ఒక వెంచర్ వద్ద అలూరు గ్రామానికి చెందిన కొత్తూరు ఎల్లా గౌడ్ (74) వడ దెబ్బ తగిలి మృతి చెందినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం అలూర్ గ్రామానికి చెందిన ఎల్లగౌడ్ గత కొన్ని ఏళ్లుగా మతి స్థిమితం సరిగ్గా లేక బుధవారం ఇంటి నుంచి వెళ్లిపోయాడు. గురువారం ఒక వెంచర్ వద్ద రోడ్ పక్కన సరిగ్గా తిండి లేక వడ దెబ్బ తగిలి మృతి చెందినట్లు మృతుని కుమారుడు గోపి గౌడ్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాట్లు ఎస్సై తెలిపారు.



మృతిచెందిన ఎల్లాగౌడ్

లోకసభ ఎన్నికల్లో
కాంగ్రెస్ జెండా ఎగరేద్దాం

- రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాం
- దేశంలో అధికారంలోకి వస్తాం
- ప్రజా పాలన అందిద్దాం
- ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-కామారెడ్డి



మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేసి రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన మాదిరిగానే దేశంలోకి అధికారంలోకి వస్తామని రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే తమ లక్ష్యంగా పెట్టుకొని ఎన్నికల్లో పనిచేయాలని కార్యకర్తలకు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలి సూచించారు. కామారెడ్డి పట్టణం గెలాక్సీ గార్డెన్ లో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ , జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థి సురేష్ షెట్కర్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక కార్యకర్తల సమావేశం గురువారం నిర్వహించారు.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ ఎన్నికల తర్వాత ఆగస్టు మాసంలో కాంగ్రెస్ పార్టీ రుణమాఫీని అందిస్తుందనీ, అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతుల డాట తమ వద్ద ఉందనీ, ఎన్నికలు కాగానే రైతుల అకౌంట్లో డబ్బులు వేయనున్నట్టు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో నాయకులు, కార్యకర్తలు కష్టపడి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని అన్నారు.

రైతులను విస్మరించిన బీజేపీ

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతు లకు, ప్రజలకు చేసిందేమి లేదని విమర్శించారు. గత ఎన్నికల సమయంలో బీజేపీ నిరుద్యోగులకు ఉద్యో గాలకు ఇస్తామని హామీ ఇచ్చి నేటి వరకు కల్పిం చలేదన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే పాంచ్ న్యాయ్ 25 గ్యారంటీలు అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయ స్తంభాలపై దృష్టి సారిస్తుందనీ, ఈ ఐదు స్తంభాలలో యువ న్యాయ్, నారీ న్యాయ్, కిసాన్ న్యాయ్, శ్రామిక్ న్యాయ్,మరియు ,హిస్సేదారి న్యాయ్, ఉన్నాయన్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టో యువతకు ఉపాధి హక్కు, హామీని ఇస్తుందనీ, పరీక్షలలో పేపర్ లీక్‌లకు కఠినమైన శిక్షను ప్రతిపాదిస్తుంది. అదనంగా, రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర, కుల ఆధారిత జనాభా గణన సమాజంలోని అట్టడుగు వర్గాలకు సంక్షేమ చర్యల కోసం చట్టపరమైన హామీని తప్పకుండా అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారని, అదే విధంగాపార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని కోరారు.

జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ షెట్కార్ ను భారీ మెజార్టీతో గెలిపించేందుకు కార్యకర్తలు సైనికుల కృషి చేయాలని పేర్కొన్నారు. పార్ల మెంట్ ఎన్నికల తర్వాత కామారెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి పూర్తిస్థాయిలో కృషి చేస్తానన్నారు. నియోజకవర్గం లోని సమస్యలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లామని ఆయన నుండి సానుకూల స్పందన లభించిందని పేర్కొన్నారు.

అనంతరం

సురేష్ షట్కార్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటు ఎందుకు వేయాలంటే బీజేపీ అన్ని రంగాల్లో విఫలమైందనీ, ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఇవ్వలేదన్నారు.పెట్రోలు లీటరుకు రూ. 35, ఇస్తామని ఇవ్వలేదు, మహిళల రక్షణ, పూర్తిస్థాయిలో భద్రత, కల్పిస్తామని కల్పించలేదన్నారు. నల్లధనాన్ని వెనక్కి రప్పించడం, విఫల మైందనీ, అదానీ, అంబానీ లాంటి క్రోనీ క్యాపిటలిస్టులను పెంచి పోషించిందన్నారు. న్యాయవ్యవస్థకు ఆటంకం కలిగించడం, ప్రజాస్వామ్యాన్ని నిరంకుశత్వం నియంతృత్వం తోపాలించడం, రాజకీయాలను నేరస్థులు, రేపిస్టులు ఇంకా అవినీతి నేతలతో నింపడం బిజెపి కి దినచర్యగా మారిందన్నారు.

కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ప్రకటించిన అన్ని పథకాలను అమలు చేస్తుందనీ, అందర్నీ సమానంగా చూస్తుందనీ, సుపరిపాలన అందిస్తుందనీ దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలి అన్నారు.

నేడు మున్సిపల్ చైర్ పర్సన్ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్‌గా నూతనంగా ఎన్నికైన గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం ఉదయం ప్రమాణ స్వీకారం చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10:30 నిమిషాలకు ప్రమాణ స్వీకారం ఉంటుందని వారు ప్రకటనలో పేర్కొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

- హాజరుకాని ఎంపీటీసీ సభ్యులు

నవతెలంగాణ-మద్నూర్



గైర్హాజరు అయిన పలువురు సభ్యులు

ఎంపీటీసీ సభ్యులు లేకపోవడంతో సర్వసభ్య సమావేశం వాయిదా వేశారు. మద్నూర్ మండల ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం అధ్యక్షురాలు వాగ్మారే లక్ష్మీబాయి అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీ సభ్యులు గైరాజరయ్యారు. సర్వసభ్య సమావేశానికి ఎంపీటీసీల ఫోరం లేకపోవడంతో అధ్యక్షులు అనుమతితో మండల సర్వేసభ్య సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి రాణి ప్రకటించారు. మండల సర్వసభ్య సమావేశానికి ఇద్దరు ఎంపిటిసిలు మాత్రమే హాజరు కావడం సరైన ఫోరం లేక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశానికి అధికారులు మండల వ్యవసాయ అధికారి రాజు, మండల విద్యాశాఖ అధికారి రాములు నాయక్, మండల పంచాయతీ అధికారి వెంకట నర్సయ్య, ఆర్డబ్ల్యూఎస్ శాఖ ఏఈ గణేష్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, ఉపాధి హామీ ప్రోగ్రాం అధికారి పద్మడోంగ్లి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, ఆర్టీసీ శాఖ అధికారి, తదితరులు హాజరయ్యారు, ఎంపీటీసీల ఫోరం లేదు అనుకుంటే సరైన శాఖల అధికారులు కూడా పూర్తిస్థాయిలో హాజరు కాలేకపోయారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



బాధిత కుటుంబీకులతో మాట్లాడుతున్న షబ్బీర్‌అలీ

నవతెలంగాణ-భిక్కనూర్

భిక్కనూర్ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గజవాడ నాగరాజు తల్లి ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ గురువారం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. తల్లి మరణానికి గల కారణాలు తెలుసుకొని ఓదార్చారు. షబ్బీర్ అలీ వెంట టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, ఎంపీపీగాల్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, నాయకులు లింగారెడ్డి, నరసింహారెడ్డి, వెంకటేష్, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

భిక్కనూర్ : మండలంలోని రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ సమక్షంలో గురువారం కాంగ్రెస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారు బాపురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రాజిరెడ్డి, వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు చేరారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరణ్‌రెడ్డి, డిసిసి ఉపాధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి, మండల అధ్యక్షులు భీమ్‌రెడ్డి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధాన్యం తరలింపులో
రైతులకు ఇబ్బందులు కలిగించొద్దు

- ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్‌లు సహకరించాలి
- జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్

నవతెలంగాణ-కామారెడ్డి



ట్రాన్స్‌పోర్టు నిర్వహకులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్

ధాన్యం తరలింపులో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాన్స్‌పోర్ట్ కాంట్రాక్టర్లు సహకరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ చంద్రమోహన్ అన్నారు. కామారెడ్డి కలెక్టర్ కార్యాలయంలోని జేసీ చాంబర్‌లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఏర్పడిన సమస్యలపై ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిలువలు లేకుండా ఎప్పటికప్పుడు ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్ ధాన్యాన్ని సంబంధిత మిల్లులకు తరలిం చాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం అకాల వర్షాల వల్ల తడువకుండా చూడాలని కోరారు. ధాన్యం తడిస్తే ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి మల్లికార్జున బాబు, ఇన్చార్జి జిల్లా పౌరసరఫరాల మేనేజర్ నిత్యానంద్, 10 క్లస్టర్ల ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే

నవతెలంగాణ-లింగంపేట్



వధూవరులను ఆశీర్వదిస్తున్న ఎమ్మెల్యే

మండల సమీపంలోని లింగంపల్లి గ్రామ చౌరస్తా వద్ద ఓ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన వివాహ వేడుకల్లో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర నారాగౌడ్ ద్వితీయ కుమారుడు మోహన్‌గౌడ్, మనోజ్ఞ వివాహము జరిగింది. ఈ వివాహానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆయన వెంట ప్రజాప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

సెంటర్ దాటితే
ధాన్యం బాధ్యత నిర్వహకులదే

- ధాన్యం కొనుగోలుపై రసీదు రైతులకు ఇవ్వాలి
- జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి
- గత ప్రభుత్వం రైతు సమస్యలు తీర్చలేదంటూ విమర్శ

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్



కొనుగోలు కేంద్రంలో రైతులతో మాట్లాడుతున్న ప్రతినిధులు

ధాన్యం కొనుగోలు జరిగిన తర్వాత సెంటర్ దాటితే ధాన్యం బాధ్యత రైతులది కాదని, కొనుగోలు చేసిన వారిదేనని జాతీయ కిసాన్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ కోదండరెడ్డి అన్నారు. మండలంలోని తాండూర్ గ్రామంలో గల ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర కిసాన్ సంఘం అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డితో కలిసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో గత పది సంవత్సరాల నుంచి రైతులకు అన్యాయం జరిగిందని ధాన్యం కొనుగోలు దగ్గర నుంచి ప్రతి విషయంలో రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆయన పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో 40కిలోల సంచికి అధికంగా రెండు కిలోల 200గ్రాములు అధికంగా తూకం వేయడంపై ఆయన పరిశీలించారు. రైతుల వద్ద నుంచి కేవలం 41కేజీ 500 గ్రాములు మాత్రమే తూకం వేయాలన్నారు. గత ప్రభుత్వం విధించిన విధి విధానాలు ప్రస్తుతం కొనసాగుతున్నాయని వాటిని పరిశీలించి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి నివేదికలు సమర్పించనున్నట్లు వారు తెలిపారు. రైతులకు ధాన్యం విక్రయించిన తర్వాత తెల్లగాగితంపై కాకుండా రసీదు ఇవ్వాలని ఆయన సీఈఓ జైపాల్ రెడ్డికి సూచించారు. రైతులకు ఇస్తున్న రసీదుపై హమాలీలకు చెల్లిస్తున్న 36 రూపాయల వివరాలు కూడా ఆ రసీదులో నమోదు చేయాలని సీఈవోకు ఆయన సూచించారు. రైతు దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో జరుగుతాయని కేవలం రాష్ట్ర ప్రభుత్వం మధ్యవర్తిగా వ్యవహరిస్తుందని ప్రతి విషయాన్ని రైతులకు నేరుగా ఉన్న ఇబ్బందులను తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇవ్వడానికి వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

గత ప్రభుత్వ హయాంలో రైతుల దగ్గర నుంచి తూకం పేరుతో రైస్ మిల్లర్లు రైతులకు అన్యాయం చేసినట్టు తెలిపారు. రైతు ధాన్యం కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి తూకం వేసిన తర్వాత మిగతా బాధ్యత అంతా కొనుగోలు కేంద్రానిది అవుతుందని తెలిపారు. మిగతా విషయాలన్నీ వారే చూసుకోవాల్సి ఉంటుందని రైతుకు ఎలాంటి సంబంధం లేదని రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకూడదని ఆయన సూచించారు. పార్ట్ బి, పార్ట్ సి, లో ఉన్న ధరణి వెబ్‌సైట్‌లో ఉన్న రైతుల భూములకు సంబంధించి ప్రతీది జూన్ 4లోపు పరిష్కారం కావడం జరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో వారి వెంట ప్రాథమిక సహకార సంఘ అధ్యక్షుడు ఆకిడి గంగారెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్‌గౌడ్, కాంగ్రెస్ నాయకులు రామచంద్రారెడ్డి, బోయిని విట్టల్, దివిటి కిష్టయ్య, వేముల సంగయ్య, సంజీవులు, వాసురెడ్డి, హైమద్ మధు. తదితరులు ఉన్నారు.

మురికి కాలువలో పసికందు మృతదేహం లభ్యం

నవతెలంగాణ-లింగంపేట్

మురికి కాలువలో పసికందు మృతదేహం లభ్యమైన ఘటన ఐలాపూర్ గ్రామంలో చోటు చేసుకుంది. మండలంలోని ఐలాపూర్ గ్రామంలో గురువారం ఉదయం మురికి కాలువలో పసికందు మృతదేహం లభించినట్లు గ్రామస్తులు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు మగ శిశువును తీసుకువచ్చి మురికి కాలువలో పడేసినట్లు గ్రామస్తులు తెలిపారు. మృతదేహాన్ని చూసి గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి లింగంపేట ఎస్సై చైతన్యకుమార్‌రెడ్డి చేరుకున్నారు. మగ శిశువు మృతదేహాన్ని కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఎస్సై తెలిపారు. మృతదేహం ఎక్కడ నుంచి వచ్చిందని పోలీసులు ఆరా తీస్తున్నారు.

వ్యక్తి అదృశ్యం

నవతెలంగాణ-వర్ని



మోస్రా మండల గోవూర్ గ్రామానికి చెందిన పులిగారి మధు (35) ఈ నెల 14 తేదీ నుంచి కనిపించడం లేదని ఎస్ఐ కృష్ణకుమార్ గురువారం తెలిపారు. ఆయన వివరాల ప్రకారం.. 14వ తేదీనా రాత్రి 9:30 గంటలకు బయటకు వెళ్లిన మధు తిరిగి ఇంటికి రాకపోవడంతో అతని భార్య జ్యోతి బంధువుల ఇండ్లలో, చుట్టూ పక్కల ఆచూకీ కోసం తిరిగినా ఎక్కడా ఆచూకీ లభించలేదు. ఆమె భర్త ఆచూకీ దొరకటం లేదని పోలీస్ స్టేషన్ పిర్యాదు చేసింది. ఆమె పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ కృష్ణ కుమార్ తెలిపారు.

గుర్తు తెలియని శవం లభ్యం



మృతుడు.. చేతిపై పచ్చబొట్టు

నవతెలంగాణ-కామారెడ్డి

జిల్లా కేంద్రంలోని సిఎస్ఐ చర్చి వద్ద గుర్తుతెలియని శవం లభ్యమైనట్టు పట్టణ ఎస్‌హెచ్ఓ చంద్రశేఖర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం గురువారం ఉదయం 6:30గంటలకు కామారెడ్డిలోని సీఎస్ఐ చర్చి కాంపౌండ్‌లో ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి శవం లభ్యం అయినదని పేర్కొన్నారు. ఇట్టి మగ వ్యక్తి శవం పరిశీలించగా అట్టి వ్యక్తి వయసు దాదాపు 30 నుంచి 40సంవత్సరాలు ఉంటుందని తెలిపారు. మృతుడు తెలుపు రంగు కలడు, అతని ఎడమ చేతిపై హార్ట్ సింబల్ ఉండి, ఒక వైపు 'ఎస్' ఒక వైపు 'ఆర్' లెటర్స్ కలవు అని పేర్కొన్నారు. మెడలో రుద్రాక్ష మాల కలదు, ఎరుపు రంగు నిండు చేతుల టీ షర్ట్, నలుపు రంగు జీన్స్ ప్యాంట్ దరించినాడు, నలుపు తెలుపు వెంట్రుకలు కలవు, ఇట్టి వ్యక్తి యొక్క శవంను ప్రస్తుతము కామారెడ్డి హాస్పిటల్ మార్చురి రూమ్‌లో ఉంచడం జరిగిందనీ తెలిపారు. ఎవరైనా ఆచూకీ తెలిసిన వారు ఉంటే ఎస్‌హెచ్ఓ, కామారెడ్డి పోలీస్ స్టేషన్‌లో సంప్రదించవలసింధిగా కోరుతున్నట్లు ప్రకటనలో తెలిపారు.

రోడ్డు ప్రమాదంపై ఎమ్మెల్యే ఆరా..



లారీ డ్రైవర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మద్నూర్

నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలకు వెళ్తుండగా మార్గ మధ్యలో ఎన్‌హెచ్ 161 ఎక్లారా గేట్ సమీపంలో మామిడి కాయల లోడ్‌తో వెళ్తున్న లారీ బోల్తా పడడం చూసిన ఎమ్మెల్యే కారు ఆపి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. లారీ డ్రైవర్లతో మాట్లాడి ప్రమాదానికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఘటన గురించి హైవే పోలీసులకు ఎమ్మెల్యే ఫోన్ చేసి వాహనదారులకు ఇబ్బంది కలగకుండా తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్యే పనితీరుపై నియోజకవర్గ ప్రజల్లో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

తాగునీటీ సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి అనిల్‌కుమార్.. హాజరైన సిబ్బంది

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని గ్రామాలలో నీటి ఎద్దడి సమ్యమలు తలెత్తకుండా వెంటనే పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి ఏడిఏ అనీల్‌కూమార్ అన్నారు. గురువారం ఎంపిడివో కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాదీ హామీ సిబ్బందితో నీటి ఎద్దడి సమస్యలు, లేబర్ మోబిలైజేషన్, విద్యుత్ దీపాలు, నర్సరి గ్రీన్‌షెడ్ ఇతర సమస్యలపైన సుదీర్ఘంగా చర్చించారు. జీపీలలో సమస్యలుంటే వెనువెంటనె పరిష్కరించి సమస్యలు రాకుండా జాగ్రత్త వహించాలని గ్రామ స్థాయి అధికారులకు ప్రత్యేక అధికారి అనీల్ ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపిడివో, తదితరులు పాల్గొన్నారు.

మరిగమ్మ దేవి విగ్రహ ప్రతిష్ఠాపన

నవతెలంగాణ- బోధన్

మరిగమ్మ దేవాలయంలో మరిగమ్మ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు యజ్ఞం నిర్వహించారు. అలాగే శుక్రవారం నాడు విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటి పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మరిగమ్మ దేవాలయం ఆలయ కమిటీ సభ్యులు రామయ్య, అబ్బయ్య, పోశెట్టి, భాను ప్రకాష్, మోహన్, సురేష్, రాజు, సాయిలు, భక్తులు లు పాల్గొన్నారు.



ఆగి ఉన్న లారీని ఢీకొన్న బైక్

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

ఆగి ఉన్న లారీని బైకు ఢీకొనడంతో ఒకరి మృతిచెందగా మరొకరికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం మహామీర్ తండా కు చెందిన జాదవ్ సుధాకర్ ఆయన భార్య శిరీష గురువారం బైక్‌పై జాతీయ రహదారి 44 మీదుగా వస్తున్నారు. జక్రాన్‌పల్లి బ్రిడ్జి దగ్గర ఆగి ఉన్న లారీకి వెనకనుంచి ఢీకొని ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో సుధాకర్ అక్కడికక్కడే మృతిచెందగా శిరీషను నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. లారీ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



కామ్రేడ్ డీవీ కృష్ణ స్మారక స్తూప నిర్మాణానికి శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల రేడియో స్టేషన్ ఎదురుగా సాయి నగర్‌లో విప్లవోద్యమ నేత, కార్మిక యోధుడు, అమరుడు కామ్రేడ్ డి.వి కృష్ణ స్మారక స్తూప నిర్మాణం కోసం గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ మాట్లాడుతూ... కామ్రేడ్ డీవీ కృష్ణ ఆదర్శ కమ్యూనిస్టు, అరుదైన విప్లవోద్యమ నాయకుడని కొనియాడారు. కామ్రేడ్ డివి కృష్ణ తన జీవితాంతం విప్లవోద్యమం కోసం అవిశ్రాంతంగా కృషి చేశారని తెలిపారు. 1969లో లేబర్ డిపార్ట్మెంటులో ఉద్యోగానికి రాజీనామా చేసి విప్లవోద్యమంలోకి వచ్చారని అన్నారు. నిజామాబాద్ జిల్లాలో పార్టీ, కార్మిక, రైతు కూలీ ఉద్యమాల నిర్మాణాన్ని తీర్చిదిద్దారన్నారు. సిరిసిల్ల రైతాంగ పోరాటానికి మూలబిందువుగా నిలిచారన్నారు. అత్యంత నిజాయితీగా, ఆదర్శవంతంగా, రాజకీయాల్లో విలువైన కమ్యూనిస్టు విప్లవకారునిగా నిలిచిన వ్యక్తి కామ్రేడ్ డీవీకే అని అన్నారు. అందువల్ల కామ్రేడ్ డీవీకే స్మారక స్థూపాన్ని నిర్మించి ఘన నివాళి అర్పించాలని పార్టీ జిల్లా కమిటీ భావించిందన్నారు. కామ్రేడ్ డీవీకే ద్వితీయ వర్ధంతి జూన్ 26న స్థూపావిష్కరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్, రాష్ట్ర నాయకులు ఎం.నరేందర్, జిల్లా నాయకులు బి.దేవారం, డి.రాజేశ్వర్, సాయగౌడ్, నగర కార్యదర్శి ఎం.సుధాకర్, డివిజన్ నాయకులు సంధ్యారాణి, సాయిబాబా, సాయరెడ్డి, చరణ్, సాయన్న తదితరులు పాల్గొన్నారు.

పీజీ 1వ సెమిస్టర్ ఫలితాలు విడుదల



ఫలితాలు విడుదల చేస్తున్న పరీక్షల నియంత్రణ అధికారులు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఫిబ్రవరి-2024 లో నిర్వహించిన పీజీ 1వ సెమిస్టర్ ఎంఏ, ఎంకాం, ఎంఎస్సి, బిఎల్ఐ ఎస్సీ (రెగ్యులర్) పరీక్షా ఫలితాలు విడుదల చేశారని గిరిరాజ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామ్ మోహన్, పరీక్షల నియంత్రణ అధికారి కె.భరత్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరీక్ష ఫలితాల కళాశాల వెబ్ సైట్ https://gdcts.cgg.gov.in/nizamabad.edu నందు చూడాలని అన్నారు. 66.58 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అని అన్నారు. తెలంగాణా విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారిణి ప్రొఫెసర్ యం. అరుణ, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ సాయిలు, గిరిరాజ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రాంమోహన్ రెడ్డి, కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి కె. భరత్ రాజ్, కళాశాల అదనపు పరీక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ యస్. జ్యోతి, డాక్టర్ యం.కుమార స్వామి ఫలితాలను ప్రకటించారు.

అగ్నిమాపక పరికరాలు తనిఖీ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఫైర్ అధికారులు

నవతెలంగాణ - బాల్కొండ

అగ్నిమాపక శాఖ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం బాల్కొండ మండల కేంద్రంలోని పాండురంగ పెట్రోల్ బంక్, ఇండియన్ ఎల్పిజి గ్యాస్ గోదాంలలో అగ్నిమాపక పరికరాలను తనిఖీ చేశారు. సిబ్బందికి వినియోదారులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు పాటించవలసిన జాగ్రత్తల గురించి అగ్నిమాపక శాఖ సిబ్బంది పలు సూచనలు చేశారు. అలాగే బస్సాపూర్ గ్రామ పరిధిలోని లంగర్ బీడీ కంపెనీలో ఇండ్లలో ఉపయోగించే ఎల్పిజి సిలిండర్ ద్వారా సంభవించే అగ్ని ప్రమాదాల గురించి అవగాహన కల్పించారు. అగ్నిప్రమాదం జరిగినప్పుడు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించవలసిన మెలకువలను తెలియజేశారు. కార్యక్రమంలో అగ్నిమాపక శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ బి శేఖర్, ఫైర్ మాన్ నరేష్, హోంగార్డ్ శ్రీనివాస్, టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-ఆర్మూర్

మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానానికి బిజెపి ఎంపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ గురువారం నామినేషన్ వేశారు. ఈ నామినేషన్ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ ఇంచార్జ్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి రాజేందర్ తో కలిసి గురువారం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో అతి పెద్ద పార్లమెంట్ నియోజకవర్గం మల్కాజిగిరి అని అన్నారు. అత్యధిక మెజార్టీ తో ఈటెల రాజందర్ గెలవడం ఖాయమని అని అన్నారు కార్యక్రమంలో మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ శిల్పా రెడ్డి, కొప్పు భాషా, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కారు దిగి.. కాంగ్రెస్‌లో చేరనున్న ఎంపీపీ

- తన అనుచరులతో మంతనాలు జరుపుతున్న బుద్దే సావిత్రి రాజేశ్వర్

నవతెలంగాణ-బోధన్

బీఆర్ఎస్ పార్టీలో ముఖ్య నేతగా ఎదిగిన బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి - రాజేశ్వర్ దంపతులు గత ప్రభుత్వ హయాంలో బోధన్ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టారు .అలాగే వీరు పార్టీలో కీలక నేతగా మారి పార్టీ కార్యక్రమాలకు విజయవంతం చేయడానికి తనవంతు కృషి చేశారు. దాంతో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో సైతం వ్యక్తిగతంగా మంచి గుర్తింపు పొందారు. గతంలో టిడిపి పార్టీలో జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టిన బుద్దె రాజేశ్వర్ టిడిపిలో సైతం కీలక నేతగా జిల్లా స్థాయిలో పేరు సాధించారు. తదనంతరం జరిగిన పరిణామాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర సాధనలో జరిగిన ఉద్యమంలో ఆయన తన ఎంపీటీసీ పదవికి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. ఆయన నిర్ణయంతో జిల్లాలో తెలంగాణ ఉద్యమానికి ఒక ఊపు వచ్చినట్లు అయింది. ఆయన స్వగ్రామం సాలురలో సైతం ప్రతి ఎన్నికల్లో ఆయన మాటనే కీలకం అయింది. స్థానిక ఎన్నికల్లో బుద్ధె రాజేశ్వర్ ఎంపిక చేసిన అభ్యర్థి 100శాతం విజయం సాధిస్తాడని నమ్మకం ఏర్పడింది. ఆ నమ్మకం ఇప్పటికీ అలాగే



కొనసాగుతూ ఉండడం గమనార్హం . అయితే ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారం కోల్పోవడంతో బోధన్ నియోజకవర్గంలో ఆ పార్టీ ప్రభావం కోల్పోయింది. కార్యకర్తలను ఆదుకునే నాధుడే లేరు. కనీసం ఏమైనా కార్యక్రమాలు చేపడితే ముందుకు వచ్చేవారు లేకుండా పోయారు. దీంతో బీఆర్ఎస్ పార్టీలో ఉన్న ముఖ్య నాయకులు, ద్వితీయ శ్రేణి నాయకుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైంది. ఈ క్రమంలో గత కొన్ని రోజుల నుండి బోధన్‌లో ముఖ్య నేతలుగా చలామణి అవుతున్న వారు స్తబ్దుగా ఉండిపోయారు. దీంతో అధికార కాంగ్రెస్‌లో పార్టీలో పలు గ్రామాలకు చెందిన ఎంపీటీసీలు, సర్పంచులు చేరిపోయారు. ప్రస్తుతం బోధన్ ఎంపీపీ బుద్దె సావిత్రి - బుద్ధి రాజేశ్వర్ దంపతుల సైతం కాంగ్రెస్ పార్టీలో చేరడానికి గత కొన్ని రోజుల నుండి కార్యకర్తలతో మంతనాలు చేస్తున్నట్టు సమాచారం. చివరికి ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి సహకారంతో కార్యకర్తల నిర్ణయంతో ఎంపీపీ దంపతులు నేడో, రేపో కాంగ్రెస్ పార్టీలో చేరనున్నట్లు తెలిసింది. 30 సంవత్సరాలుగా రాజకీయాలలో తనదంటూ గుర్తింపు తెచ్చుకున్న బుద్దె రాజేశ్వర్ బోధన్ నియోజకవర్గంలో మచ్చలేని నాయకుడిగా పేరు తెచ్చుకున్నారు. అలాగే తన సామాజిక కుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా సైతం ఆయన బాధ్యతలు చేపట్టారు. ఒక దశలో బీసీలకు ఎమ్మెల్యేగా అవకాశం వస్తే ముందు వరుసలో బుద్దె రాజేశ్వర్ పేరునే ఎందరో గుర్తు చేసుకుంటారు. ఈ క్రమంలో ఆయన లోక్ సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతుండడంతో ఎంపీ అభ్యర్థి విజయానికి బీసీల ఓట్ల సైతం పెరిగే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. ఆయన 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో బోధన్ నియోజకవర్గంలో ఆయన అనుచరులుగా ఎందరో ఉన్నారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఎంపీపీ బుద్దే సావిత్రి రాజేశ్వర్ దంపతుల భవిష్యత్ పై నాయకులు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

లక్ష్యాల సాధనకు పాఠశాల విద్యే కీలకం

- పోటీపరీక్షలు విద్యార్థుల ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయి
- విద్యుత్‌శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ దాసరి చంద్రశేఖర్

నవతెలంగాణ-సిరికొండ

విద్యార్థులు భవిష్యత్తులో నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించుటకు పాఠశాల విద్య కీలకమని, ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులు వివిధ పోటీ పరీక్షలలో పాల్గొనడం అభినందనీయమని, ఇవి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తాయని సిరికొండ విద్యుత్ శాఖ ఎఈ. దాసరి చంద్రశేఖర్ తెలిపారు. అబాకస్, వేదిక్ మ్యాథ్స్ వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ పాఠశాల విద్యార్థులకు పాఠశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో చాంపియన్, జీనియస్ అవార్డులు, మెడల్స్‌లను బహుకరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎఈ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. గణితమంటే భయాన్ని తొలగించి ఆసక్తిని



అవార్డులు అందుకున్న విద్యార్థులు

పెంపొందించుటకు సులభంగా తక్కువ సమయంలో గణిత సమస్యలను సాధించుటకు అబాకస్ వేదిక్ మ్యాథ్స్ దోహద పడుతుందని తెలిపారు. పాఠశాల స్థాయిలో మనం అలవర్చుకున్న క్రమశిక్షణ, ఉత్తమ నడవడిక మన వ్యక్తిత్వ వికాస నిర్మాణానికి దోహదపడుతాయని అన్నారు. కృషి, పట్టుదల కఠోర సాధనతో విద్యాభ్యాసం చేస్తే అనుకున్న లక్ష్యాలను సులభంగా చేరుకుంటమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో విషయ పరిజ్ఞానం, నైపుణ్యత, సమయపాలన, వినూత్న ఆలోచనలు, సమకాలీన అంశాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, గణితశాస్త్ర బోధన సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బీఫామ్ అందుకున్న బాజిరెడ్డి గోవర్ధన్



బాజిరెడ్డి గోవర్ధన్‌కు బీఫాం అందజేస్తున్న కేసీఆర్

నవతెలంగాణ-మోపాల్

హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేతుల మీదుగా నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ గురువారం బీఫామ్ అందుకున్నారు. ఎలక్షన్ ఖర్చు నిమిత్తం 90 లక్షల రూపాయలు విలువ గల చెక్కును కూడా అందించారు. ఈ కార్యక్రమంలో బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, విజీ గౌడ్, జెడ్పి చైర్మన్ దాదన్న గారికి విట్టల్ రావు తదితరులు పాల్గొన్నారు.

నేడు బాజిరెడ్డి నామినేషన్

మండల కార్యకర్తలు తరలి రావాలి

శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆఫీసులో బీఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్ వేస్తున్న సందర్భంగా మండల బీఆర్ఎస్ కార్యకర్తలు తరలిరావాలని మోపాల్ మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మోచ్చ శ్రీనివాస్, జెడ్పిటిసి కమల నరేష్ తెలిపారు. అలాగే మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు కూడా రేపు బాజిరెడ్డి గోవర్ధన్‌తో నామినేషన్ దాఖలకు రానున్న సందర్భంగా నామినేషన్ వేసిన తర్వాత పాత కలెక్టరేట్ సభలో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. కావున తప్పకుండా రావాలని వారు తెలిపారు

మహిళ హత్య కేసులో ఒకరి అరెస్టు

నవతెలంగాణ ఆర్మూర్

పట్టణం లోని సంతోష్ నగర్‌లో జరిగిన మహిళ హత్య కేసులో ఒక వ్యక్తిని అరెస్టు చేసినట్లు పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ గురువారం వెల్లడించారు. పట్టణానికి చెందిన రాసురి లాస్యను కామారెడ్డి జిల్లా దోమకొండ మండలం యాడారం స్వగ్రామానికి చెందిన అల్లెపు మల్లయ్య హత్య చేయగా ఆయనను జిల్లా కేంద్రంలోని బీడీ వర్కర్స్ కాలనీ నాగారంలో అరెస్టు చేసినట్లు తెలిపారు. నేరస్థుడి నుండి 20గ్రాముల బంగారు పుస్తెల తాడు, 5గ్రాముల బంగారు చైను, 715 గ్రాముల జత వెండి పట్ట గొలుసులు, మొత్తం 25 గ్రాముల బంగారం 71.5 గ్రాములు వెండి చంపడానికి ఉపయోగించిన కొడవలి స్వాధీనం చేసుకున్నారు. సుమారు ఏడు సంవత్సరాల క్రితం మృతురాలి ఇంట్లో కిరాయికి ఉండి వెళ్ళిపోయిన ఆయన తరచూ వారి ఇంటికి వచ్చి పోతుండేవాడు. ఈ క్రమంలో మృతురాలి ఒంటిపై గల బంగారు ఆభరణాలను చూసి ఎలాగైనా చంపేసి ఆమె మెడలోని బంగారు ఆభరణాలను దొంగిలించాలనే ఉద్దేశ్యంతోగత నెల 23న మధ్యాహ్నం మృతురాలి ఇంటికి వెళ్లాడు. ఆమె ఒంటరిగా ఉన్నది చూసి అదే అదునుగా భావించి ఆమె గొంతుపై ఇంట్లోనే గల కొడవలితో బలంగా పొడిచి చంపి ఆమె మెడలోని బంగారు పుస్తెల తాడు, బంగారు చైను, ఒక జత వెండి పట్ట గొలుసులను తీసుకెళ్లాడు. సీసీ కెమెరా పాత నేరస్థుల రికార్డుల ఆధారంగా నిందితునిని పట్టుకున్నారు.. ఈయనపై ఇదివరకే (3) దోపిడి హత్య కేసులు, (11) రాబరీ కేసులు ఉన్నట్టు తెలిసింది. నిందితుడిని పట్టుకునేందుకు కృషిచేసిన ఏసిపి జి. బస్వా రెడ్డి ఆధ్వర్యంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ వి. రవి కుమార్, తదితర పోలీసులను పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అభినందించి వీరికి రివార్డులు అందజేశారు.

పంచాయతీ భవనంకోసం తండావాసుల ధర్నా

నవతెలంగాణ-సిరికొండ

గ్రామపంచాయతీ భవనం కోసం సర్పల్లి తండా గ్రామస్తులు రోడ్డెక్కారు. మండలంలోని సర్పల్లి తండా గ్రామస్తులు గ్రామపంచాయతీ భవన నిర్మాణంకోసం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గతంలో సర్పల్లి తండానే గ్రామపంచాయతీగా ప్రకటించిందని, ప్రస్తుతం గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని వడ్డెర కాలనీలో నిర్మాణం చేయకుండా వెంటనే నిలిపివేయాలని అన్నారు. సర్పల్లి తండాలోనే గ్రామపంచాయతీ నిర్మాణం చేయాలని, ఇందుకు రూరల్ ఎమ్మెల్యే చొరవ తీసుకొని సర్పల్లి తండాలోనే గ్రామపంచాయతీ భవనం నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవా లని గ్రామస్తులు వేడుకుంటు న్నారు. తండావాసులు రోడ్డెక్కడంతో



తండావాసులతో మాట్లాడుతున్న ఎస్ఐ

వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ రమేష్ సిబ్బందితో అక్కడికి చేరుకున్నారు. గ్రామస్తులను సముదాయించి ఆందోళన విరమింప జేశారు.

ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ

ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అవకాశం

నవతెలంగాణ కంఠేశ్వర్

2023-24 విద్యా సంవత్సరములో పదవతరగతి మార్చి -2024 లో ఉన్నత శ్రేణిలో ఉత్తీర్ణులైన పేద ఎస్సీ, ఎస్.టి, బిసి మైనారిటీ విద్యార్థులకు ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్టు నిజామాబాద్ షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి గురువారం ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి కార్పొరేట్ జూనియర్ కళాశాలలో చదివించుటకు ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. తదుపరి ఎంసెట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక శిక్షణ నిచ్చు కళాశాలల ఎంపిక నిమిత్తమై జిల్లాలో పేరొందిన) కళాశాలల వారు వారి ఫీజు వివరాలు, వసతుల కల్పన మొదలగు వివరాలను తెలుపుతూ సంబంధిత తమ తమ కళాశాలలను http://telanganaepass.cgg.gov.in (సంబంధిత జూనియర్ కళాశాల లాగిన్) ద్వారా ఆన్లైన్ వెబ్సైట్‌లో ఈనెల 27 నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఐస్ యాపిల్ ఆరోగ్యకరం

- తాటిముంజలు డజన్ రూ.100 నుండి 120
- నగరంలోని ప్రధాన కూడళ్లలో అమ్మకాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

వేసవికాలం వచ్చిందంటే చాలు తాటి ముంజలు గుర్తుకొస్తాయి. తాటి ముంజలను ప్రజలు ఎంతో ఇష్టపడి కొనుగోలు చేస్తారు. వాటిని తినడానికి అందరూ ఇష్టపడతారు. మండే ఎండల్లో ముంజలు ఆరోగ్యానికి ఎంతో మేలుచేస్తున్నాయి. గ్రామాలనుంచి పలువురు ముంజలను తీసుకొచ్చి నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని ప్రధాన ప్రాంతాల్లో విక్రయిస్తున్నారు. ముంజలు ఆరోగ్యానికి మేలు చేయడంతోపాటు ఈసీజన్‌లో అమ్మకందారులకు ఉపాధి దొరుకుతుంది.

శరీరానికి చలువ

తాటిముంజలు చూడటానికి జెల్లీలా, పట్టుకుంటే జారిపోయేంత మృదువుగా, నోట్లో వేసుకుంటే కరిగిపోయేలా తియ్యగా, లేత కొబ్బరిలా ఉంటాయి. ఈ పండు శరీరానికి చలువ చేస్తుంది. నిజామాబాద్ నగరంలోని ప్రధాన కూడళ్ల వద్ద తాటిముంజలను అమ్ముతున్నారు. తాటి ముంజలు ఒక డజన్ 100 నుంచి 120 వరకు విక్రయిస్తున్నారు.



తాటి ముంజలు శరీరానికి ఆరోగ్యానికి ఎంతో మేలున్ చేస్తాయని వైద్య నిపుణులు అంటున్నారు. తాటి ముంజలు కాలేయ సంబంధ సమస్యల్ని తగ్గిస్తాయని, శరీరంలో గ్లూకోజ్ స్థాయిని పెంచి.. శరీరానికి కావాల్సిన మినరల్స్, న్యూట్రియంట్ల శాతాన్ని బ్యాలెన్స్ చేయడంలో ముంజలు కీలక పాత్ర పోషిస్తాయి అని చెబుతున్నారు. అలసట దూరం చేస్తుంది అని, తక్కువ మొత్తంలో క్యాలరీలు, ఎక్కువ మొత్తంలో శరీరానికి కావాల్సిన శక్తి అందిస్తాయి అని తెలిపారు. వేసవిలో చలువ కోసం తాటి ముంజల్ని తినడం చాలా అవసరం అని, ముంజల్లో నీటి శాతం అధికంగా ఉండటం వల్ల వేసవిలో శరీరానికి కావాల్సిన మినరల్స్, చక్కెరలను సమతుల్యం చేస్తాయి అని చెబుతున్నారు. అంతేకాకుండా వీటిలో అధిక మొత్తంలో విటమిన్ ఎ,బి,సి ఐరన్, క్యాల్షియం, జింక్, ఫాస్ఫరస్, పొటాషియం వంటివి పుష్కలంగా ఉంటాయని అన్నారు. వేసవి కాలంలో దురద నుంచి ఉపశమనం అందించి, శరీరాన్ని చల్లగా ఉంచుతాయని వైద్య నిపుణులు అంటున్నారు.



పాతకలెక్టరేట్ వద్ద తాటీ ముంజలు విక్రయిస్తున్న పలువురు మహిళలు

జీర్ణవ్యవస్థకు మేలు

గర్భధారణ సమయంలో కొంతమందికి ఏది తిన్నా జీర్ణం కాకపోవడం లాంటి సమస్య ఎదురవుతుంది. అలాంటి వారు ముంజల్ని తినాలి. ఫలితంగా జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. అంతేకాకుండా.. ఈ సమయంలో ఎదురయ్యే మలబద్ధకం, ఎసిడిటీ.. లాంటి ఆరోగ్య సమస్యల్ని కూడా దూరం చేస్తాయని పలువురు అంటున్నారు.